Digital, tmedia.net.in

# టీ-మీడియా

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 155
సంచిక : 273
పేజీలు : 3

GSTIN: 36FDKPS1308P1ZX | Analytics ID: UA-194163459
Domain ID : DC7812B9B3101414BB98847D724E48B3A-IN

శనివారం, జూన్ 13, 2026


## ఏసీబీ వలలో ఎంపీడీఓ, ఎంపీఓ.



**టీమీడియా జూన్12 కురవి:**మహబూబాబాద్ జిల్లా జిల్లా నర్సింహులపేట మండల పరిషత్లో శుక్రవారం అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు ఆకస్మికంగా దాడులు నిర్వహించి ఇద్దరు అధికారులతో పాటు ఒక మధ్యవర్తినీ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఏసీబీఎస్ డీపీ సాంబయ్య బహిరంగ బృందం నిర్వహించిన ఈ దాడుల్లో, మండల పరిధిలోని ఓ నూతన వేంచర్ సంబంధించిన అనుమతుల కోసం రూ.45 వేలం తీసుకోగా ఎంపీడీవో రాధిక, ఎంపీవో కిన్నెర యాకయ్యలను అదుపులోకి తీసుకున్నారు. ఈ వ్యవహారంలో మధ్యవర్తిగా వ్యవహరించిన ఎంపీడీవో కుమారుడు రాంప్రసాద్ను కూడా అధికారులు పట్టుకున్నారు. ఫిర్యాదు మేరకు ముందస్తు ప్రణాళికతో ఈ ఆపరేషన్లో లంచం స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. అనంతరం మండల పరిషత్ ఏసీబీ అధికారులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. సంబంధిత పత్రాలు, రికార్డులను పరిశీలించడానికి సంబంధించిన ఆధారాలను సేకరించారు.

# భూదాహం



## చెరువులను ఆక్రమిస్తున్న కబ్జాదారులు

-ఉనికిని కాపాడుకునే పరిస్థితి

-మారుతున్న హద్దులు

**టి మీడియా, జూన్ 12 , సత్తుపల్లి :**

**వర్షాకాలంలో నిండుకుండలా కళకళలాడిన వేశ్యకాంతల చెరువు నేడు తన ఉనికిని కాపాడుకునే పరిస్థితికి చేరిందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చెరువు పరిధిలో భూముల విలువలు పెరగడం, పట్టణ విస్తరణ వేగం పెరగడం, ప్రభుత్వ భూములపై పర్యవేక్షణ తగ్గిపోవడం వంటి కారణాలతో చెరువు చుట్టూ అనేక ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చెరువులు కేవలం నీటిని నిల్వ చేసే గుంతలు కావు. అవి భూగర్భ జలాల నిల్వ కేంద్రాలు. వర్షపు నీటిని భద్రపరిచే సహజ వ్యవస్థలు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఆధారాలు. అలాంటి వనరులపై క్రమంగా ఒత్తిడి పెరుగుతుండటం పర్యావరణ వేత్తలను కలవరపెడుతోంది.**

**హద్దులే మారుతున్నాయా**

స్థానిక ప్రజలు చెబుతున్న వివరాల ప్రకారం గత రెండు దశాబ్దాల్లో చెరువు పరిసర ప్రాంతాల్లో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ఒకప్పుడు నీరు వ్యాపించిన ప్రాంతాల్లో ప్రస్తుతం వ్యవసాయం, కంచెలు, భూమి వినియోగ మార్పులు కనిపిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. ప్రతి చెరువుకు రెవెన్యూ రికార్డుల్లో స్పష్టమైన హద్దులు ఉంటాయి. ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్టీఎల్), శిఖం భూములు, కాలువలు, నీటి ప్రవాహ మార్గాలు వంటి అంశాలు అధికారిక రికార్డుల్లో నమోదై ఉంటాయి. అయితే క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులు వాటికి సరిపోతున్నాయా లేదా అన్న ప్రశ్న ఇప్పుడు ముందుకు వస్తోంది.

**విలువైన భూములపై పెరిగిన ఆసక్తి**

సత్తుపల్లి పట్టణ విస్తరణతో చెరువు చుట్టూ ఉన్న భూముల ధరలు గత కొన్నేళ్లుగా గణనీయంగా పెరిగాయి. దీంతో ప్రభుత్వ భూములు, చెరువు పరిధి ప్రాంతాలపై కూడా కొందరి దృష్టి పడినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. పర్యావరణ నిపుణుల అభిప్రాయం ప్రకారం దేశవ్యాప్తంగా చెరువుల ఆక్రమణల వెనుక ప్రధాన కారణం భూముల వాణిజ్య విలువ పెరగడమే. మొదట తాత్కాలిక వినియోగంతో మొదలయ్యే ఆక్రమణలు తరువాత శాశ్వత నిర్మాణాలుగా మారుతున్నాయని వారు చెబుతున్నారు.

**నీటిని కోల్పోతే భవిష్యత్ ఏంటి?**

సత్తుపల్లి ప్రాంతం ఇప్పటికే వేసవి కాలంలో భూగర్భ జలాలపై అధికంగా ఆధారపడుతోంది. చెరువుల విస్తీర్ణం తగ్గితే భూగర్భ జలాల పునరుద్ధరణ సామర్థ్యం కూడా తగ్గిపోతుంది. దీని ప్రభావం వ్యవసాయం, తాగునీటి అవసరాలు, పర్యావరణ సమతుల్యతపై పడే అవకాశం ఉందని

2లో

# విద్యుత్ రంగ అభివృద్ధికి పెద్దపీట

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**టి మీడియా , జూన్ 12, తిరుమలాయపాలెం** :ప్రజా ప్రభుత్వంలో విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.శుక్రవారం తిరుమలాయపాలెం 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.3 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న 0.8 మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ కు, విద్యుత్ నియంత్రికల మరమ్మత్తు కేంద్రానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి పేదల సంక్షేమం, అభివృద్ధే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో విద్యుత్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా కారణంగా పొలాలకు వెళ్లిన రైతులు పాముకాటుకు గురయ్యే వారని తెలిపారు. మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి రైతులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తోందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని తెలిపారు. గత రెండున్నరేళ్లలో పాలేరు నియోజక వర్గంలో విద్యుత్ శాఖ అభివృద్ధి పనుల కోసం రూ.37.38 కోట్ల వ్యయం చేసినట్లు వెల్లడించారు.ఇళ్లపై నుంచి వెళ్లే హైటెన్షన్ విద్యుత్ లైన్ల కారణంగా దశాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల సమస్యలను ప్రజా ప్రభుత్వం పరిష్కరిస్తోందన్నారు. రూ.9 కోట్ల వ్యయంతో మూడు సబ్‌స్టేషన్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ సరఫరా మెరుగుదలకు పాలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, కొత్త రేషన్ కార్డులు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు.అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్రీనివాసచారీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.






## ఎంప్లాయిస్ కాలనీ బైపాస్ రోడ్ల దుస్థితి

**ప్రజల ప్రాణాలతో చెలగాటమ**

**టీ మీడియా ,జూన్ 12, మధిర:**మున్సిపాలిటీ 9వ వార్డు బట్టి గారి క్యాంపస్ నుండి ఎంప్లాయిస్ కాలనీ వెళ్ళు బైపాస్ రోడ్డు నందు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టిన అనంతరం రోడ్లను సక్రమంగా పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరియు పాఠశాలలు ప్రారంభంలో భాగంగా ఠాగూర్ స్కూల్ వెళ్ళుటకు విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా మారుతున్నది, పనులు పూర్తయినప్పటికీ రోడ్లు అధ్వాన్నంగా మారి, ఎక్కడికక్కడ గుంతలు, మట్టి పేరుకుపోవడంతో ప్రజల రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. కురిసిన వర్షానికి పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. రోడ్లపై మట్టి జారుడుగా మారడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. నడిచి వెళ్లేవారు సైతం జారి పడే పరిస్థితి ఏర్పడింది.ప్రజల భద్రతను పక్కన పెట్టి రోడ్లను యథావిధిగా పునరుద్ధరించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని వెంటనే అధికారులు తగు చర్యలు తీసుకొని రోడ్లు పునరుద్ధీకరణ చేయాలని రోడ్ల మరమ్మతులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



## మరిన్ని విజయాలు సాధించాలి.

**మంత్రి: పొంగులేటి ఆకాంక్ష**

**టీ మీడియా ,జూన్ 12, కూసుమంచి:**ప్రజా ప్రతినిధిగా ప్రజాసేవలో ముందుండి గ్రామాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న సర్పంచ్ కొండా కృష్ణవేణి మహిపాల్ మునుముందు మెరుగైన సేవలు అందిస్తూ మరిన్ని విజయాలు సాధించి,ప్రజల ఆదరణ పొందాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు. మండల కేంద్రం కూసుమంచి గ్రామ సర్పంచ్ కొండ కృష్ణవేణి, భర్త కొండ మహిపాల్ దంపతుల వివాహ వార్షికోత్సవం ( పెళ్లి రోజు ) శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి వేడుకలు జరుపుకోగా,మంత్రి పొంగులేటి వారిని ఆశీర్వదించారు. మీ ఇద్దరి దాంపత్య జీవితం పిల్లాపాపలతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో నిండాలని కోరుకుంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా సర్పంచ్ కొండ కృష్ణవేణి మహిపాల్ దంపతులకు వివాహ వార్షికోత్సవ ( పెళ్లిరోజు ) శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జొన్నలగడ్డ రవికుమార్ జూకూరి గోపాల్ రావు కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు బజ్జూరి వెంకటరెడ్డి నాయకులు చాట్ల పరశురాం గుండా దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొని సర్పంచి కొండ కృష్ణవేణి మహిపాల్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులకు అందుబాటులో విత్తనాలు

**టీ మీడియా,జూన్ 12,సింగరేణి(కారేపల్లి):**రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని కారేపల్లి సహకార సంఘం (సొసైటీ)లో పచ్చిరొట్ట విత్తనాలు,వరి వంగడాలు అందుబాటులో ఉంచినట్లు సొసైటీ కార్యదర్శి బి.హనుమంతరావు తెలిపారు.ప్రభుత్వ సబ్సిడీపై జీలుగు,జనుము విత్తనాలను రైతులకు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.జీలుగు విత్తనాల 30 కేజీల బస్తా సబ్సిడీ అనంతరం రూ.2,460కు,జనుము విత్తనాల 40 కేజీల బస్తా రూ.3,110కు లభిస్తాయని తెలిపారు.ఆసక్తి గల రైతులు వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా ఆన్‌లైన్ కూపన్లు పొందిన అనంతరం సొసైటీ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.అలాగే బీపీటీ--5204 వరి విత్తనాలు 25 కేజీల బస్తా రూ.1,030 ధరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.వరి విత్తనాలు కావాల్సిన రైతులు నేరుగా సొసైటీ కార్యాలయాన్ని సంప్రదించి పొందవచ్చని హనుమంతరావు తెలిపారు.



# మోడల్ కాలనీకి మౌలిక వసతులు ఎప్పుడూ?

**- నీరు, డ్రైనేజీ లేక నిత్యం నరకయాతన**

**టీ మీడియా, జూన్ 12,దమ్మపేట:**దమ్మపేట మండల కేంద్రంలోని మోడల్ కాలనీ ఏర్పడి ఎన్నో సంవత్సరాలు గడిచినా, ఇప్పటికీ కనీస మౌలిక వసతులు అందక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, తాగునీటి సమస్య రోజురోజుకు తీవ్రతరం కావడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మండుతున్న ఎండల నేపథ్యంలో తాగునీటి అవసరం ఎక్కువగా ఉన్నప్పటికీ, కాలనీలో నివసిస్తున్న కుటుంబాలకు సరిపడా నీరు అందడం లేదని స్థానికులు వాపోతున్నారు. నీటి కోసం నిత్యం అవస్థలు పడాల్సి వస్తోందని, అధికారులు సమస్యను పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మరోవైపు ఎండాకాలం ముగిసి వర్షాకాలం వస్తుందంటే కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఎత్తైన ప్రాంతంలో ఉన్న మోడల్ కాలనీ నుంచి వర్షపు నీరు దిగువ ప్రాంతాలకు వెళ్లాల్సి ఉండగా, సరైన డ్రైనేజీ లేకపోవడంతో నీరు ఇళ్లలోకి చేరి ప్రతి సంవత్సరం భారీ నష్టాన్ని కలిగిస్తోందని చెబుతున్నారు. వర్షం కురిసిన ప్రతిసారి ఇళ్లలోకి నీరు చేరి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో ప్రభుత్వం కేటాయించిన అనేక స్థలాలు ఇప్పటికీ ఖాళీగానే ఉండిపోవడంతో వాటి చుట్టూ పిచ్చిమొక్కలు విస్తరించాయి. ఈ కారణంగా దోమల బెడదతో పాటు పాములు సంచరిస్తున్నాయని, చిన్నారులు ఉన్న కుటుంబాలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఖాళీ స్థలాల నిర్వహణపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ సమస్యలపై ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులు, అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేకపోయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారుతున్నాయి, అధికారులు మారుతున్నారు కానీ తమ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని



విమర్శిస్తున్నారు. మోడల్ కాలనీ ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించి, తాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మోడల్ కాలనీ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు న్యాయం చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు




## రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ ప్రారంభం

**టీ మీడియా , జూన్ 12 కురవి :** నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్ అందించేందుకు రూపొందించిన "రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్ యాప్"ను మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ గురువారం మహబూబాబాద్‌లోని ఆర్తి గార్డెన్స్‌లో ప్రారంభించారు. బీఆర్ఎస్ నేతలతో కలిసి ఈ యాప్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల లక్ష్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఏనుగుల రాకేష్ రెడ్డి ఈ యాప్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.రిజర్వేషన్ల పేరుతో యువతను మోసం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను తగ్గిస్తోందని, నిరుద్యోగుల కన్నీరు ప్రభుత్వానికి శాపంగా మారుతుందని అన్నారు. పోలీస్ శాఖలో ఉద్యోగ నోటిఫికేషన్లను 5 వేల నుంచి 20 వేల వరకు పెంచాలన్న యువత డిమాండ్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు, డీఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు డా. వివేక్, మున్సిపల్ మాజీ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్లు ఎండీ ఫరీద్, మార్నేని వెంకన్న, యాళ్ల మురళీధర్ రెడ్డి, మార్నేని రఘు, జెర్రిపోతుల వెంకన్న, మన్యు ప్యాట్నీ, బొడ శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-మంత్రి పొంగులేటి**

**టి మీడియా, జూన్ 12 ,ఖమ్మం రూరల్ :** పేదల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని రాంలీలా ఫంక్షన్ హాల్‌లో కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 76 మంది లబ్ధిదారులకు ఆయన చెక్కులను పంపిణీ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంత ఇంటి కలను సాకారం చేస్తున్నామని చెప్పారు. గత రెండున్నర ఏళ్లుగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డుల వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రజల ఆశీస్సులతో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ వినయందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## వర్షాకాలం ముందస్తు చర్యలపై

## వ్యాపారస్తులతో సమావేశం

**పారిశుధ్యం పట్ల వ్యాపారస్తులు సహకరించాలి**

**సర్పంచ్ మేదరి వీర ప్రతాప్**

**టీ మీడియా,జూన్12,సింగరేణి(కారేపల్లి):**వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సింగరేణి గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, ప్రజారోగ్య పరిరక్షణపై వ్యాపారస్తులకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ), పంచాయతీ కార్యదర్శి బి. నెహ్రూ పాల్గొని వ్యాపారస్తులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చికెన్, మటన్ షాపుల నుంచి వచ్చే వ్యర్థాలను రహదారుల పక్కన,బహిరంగ ప్రదేశాల్లో , గ్రామ శివార్లలో పడవేయవద్దని సూచించారు.వ్యర్థాల వల్ల దుర్వాసన వ్యాపించి పరిసరాలు కలుషితమవడంతో పాటు తాగునీటి వనరులు కూడా కలుషితమయ్యే ప్రమాదం ఉందన్నారు.పారిశుధ్యం లోపిస్తే ప్రజలు వివిధ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.అలాగే వాటర్ ప్లాంట్ యాజమానులు వర్షాకాలంలో నీటి నాణ్యతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని కోరారు.వాటర్ క్యాన్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని,నీటి రవాణా వాహనాలను మైనర్లకు అప్పగించవద్దని సూచించారు.ఈ సమావేశంలో వ్యాపారస్తులు గొడుగు శ్రీను,బాజీ,కోటి,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# భూదాహం

నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం కనిపించే కొన్ని ఎకరాల భూమి సమస్య, భవిష్యత్తులో నీటి సంక్షోభానికి దారి తీసే ప్రమాదం ఉందని వారు సూచిస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో నిజాలు వెలుగులోకి రావాలంటే..**

చెరువు మొత్తం విస్తీర్ణంపై ఆధునిక సర్వే నిర్వహించడం, డ్రోన్ మ్యాపింగ్ చేయడం, పాత రికార్డులను ప్రజలకు అందుబాటులో ఉంచడం, హద్దు రాళ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలు అవసరమని స్థానికులు కోరుతున్నారు. ప్రజా ఆస్తుల పరిరక్షణలో ప్రభుత్వ యంత్రాంగం ఎంత చురుకుగా వ్యవహరిస్తుందో, వేశ్యకాంతల చెరువు భవిష్యత్తు దానిపైనే ఆధారపడి ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

**చెరువు నిలిస్తేనే భవిష్యత్తు నిలుస్తుంది**

చెరువులు కేవలం గతానికి గుర్తులు కావు. అవి రేపటి తరాలకు నీటి భద్రతను అందించే సహజ సంపద. వేశ్యకాంతల చెరువు విషయంలో వెలుగులోకి వస్తున్న అంశాలు కేవలం ఒక ప్రాంతానికి సంబంధించినవి కాదు. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల పరిరక్షణపై జరుగుతున్న చర్చకు ఇది మరో ఉదాహరణగా మారుతోంది.



## అంబేద్కర్ భవనానికి రూ.51వేల విరాళం

**టిమీడియా, జూన్12,కురవి :** శిథిలావస్థకు చేరుకున్న అంబేద్కర్ భవనం పునరుద్ధరణకు ఇచ్చిన మాటను డీఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ నిలబెట్టుకున్నారు. తన జన్మదినం పురస్కరించుకొని భవన నిర్మాణం కోసం రూ.51 వేల చెక్కును ఆయన అందజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వివేక్ మాట్లాడుతూ, "తల్లిదండ్రులు జన్మనిస్తే, బాబా సాహెబ్ అంబేద్కర్ కు జీవితాన్నిచ్చారు" అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత ఆశయాలను భావితరాలకు చేరవేయడంలో అంబేద్కర్ భవనాల పాత్ర కీలకమని పేర్కొన్నారు. కురవి మండల కేంద్రంలోని భవనం శిథిలావస్థలో ఉండటం బాధాకరమని, పునరుద్ధరణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ ఐ జే యు జిల్లా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్,సర్పంచ్ బాదావత్తు లక్ష్మి, ఆలయ మాజీ చైర్మన్ రాజు నాయక్, వార్డ్ సభ్యులు దైదభద్రయ్య, మాజీ వార్డ్ సభ్యులు ఇరుగు వెంకన్న, తెలంగాణ ఉద్యమకారులు కిన్నెర మల్లయ్య, బోల్లం ఉప్పలయ్య, రమణ తదితరులు పాల్గొన్నారు.




## దాడి చేసిన వారిని శిక్షించి న్యాయం చేయాలి

**-బాధితుల వేడుకోలు**

**టీ మీడియా ,జూన్ 12, ఖమ్మం:**
మా ఇంటికి వచ్చి గొడవ చేసి మాపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని, తమ ఫిర్యాదును పట్టించుకోని పోలీసులపై చర్యలు తీస న్కోవాలని బాధితులు రాము పెరుమాళ్, రాము సుధ వేడుకొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తమిళనాడు నుండి వచ్చిన వచ్చిన తాము పాకబండబజార్‌లో ఉంటూ తినుబండారాలు తయారు చేసి అమ్ముకుంటూ జీవనం సాగస్తున్నామని తెలిపారు. చుట్టుపక్కల వారికి ఇబ్బందులు కలుగకుండా పొగ గొట్టాన్ని సుమారు 40 అడుగుల పైనే ఉంచి చిమ్నీతో తినుబండారాలు తయారు చేసుకుంటున్నామని తెలిపారు. పొగ గొట్టం వల్ల పొగ వస్తుందంటూ పక్కనే ఉన్న ఇంటికి సంబంధించిన వ్యక్తితో పాటు కొంతమంది తమ ఇంట్లోకి జొరబడి అకారణంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళ అని చూడకుంటా కొట్టారని తెలిపారు. వారు దాడి చేసిన దృశ్యాలు సిసి కెమెరా ఫుట్టేజిలో ఉన్నాయన్నారు. దాడి సంఘటనపై వన్‌టౌన్ సిఐకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని తెలిపారు. అకారణంగా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు దాడి చేసి తమ వ్యాపారాలపై జరిమానాలు విధిస్తున్నారని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించకపోయినా జరిమానాలు విధించడమేంటని ప్రశ్నించారు. తమను భయభ్రాంతులకు గురి చేస్తున్న వ్యక్తిపై, తమ ఫిర్యాదును పట్టించుకోని పోలీసులపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# తాలిపేరు నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలి

**- మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**జిల్లా కలెక్టర్ అంకిత్**





**టీ మీడియా ,జూన్ 12, దుమ్ముగూడెం :**మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యటించి తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువతో పాటు దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సాగునీటి సరఫరా, వైద్య సేవల నిర్వహణపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.మొదటగా వీరభద్రపురం గ్రామం పరిధిలోని తాళిపేరు ప్రాజెక్టు ఎడమ కాలువను పరిశీలించిన కలెక్టర్, కాలువ పరిస్థితులు, నీటి ప్రవాహం, ఆయకట్టు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాళిపేరు ప్రాజెక్టు ద్వారా సుమారు 24,700 ఎకరాల భూమికి సాగునీరు అందుతుండగా, ఎడమ కాలువ 46.46 కిలోమీటర్ల పొడవుతో 34 డిస్ట్రిబ్యూటరీల ద్వారా సుమారు 21,100 ఎకరాల ఆయకట్టుకు నీటిని సరఫరా చేస్తున్నట్లు అధికారులు వివరించారు. కాలువలో పెరిగిన గడ్డి, చెత్త, పూడికను వెంటనే తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆయకట్టు చివరి భూముల వరకు నీరు చేరేలా పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.అనంతరం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ఆరోగ్య కేంద్రంలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవల నిర్వహణపై సమగ్రంగా ఆరా తీశారు. ఇన్‌పేషెంట్ వార్డును సందర్శించి చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. వైద్యులు, సిబ్బంది హాజరు వివరాలు, సేవల నిర్వహణను పరిశీలించారు.ఫిజికల్ ఫిట్‌నెస్ సర్టిఫికెట్ కోసం వచ్చిన విద్యార్థులతో మాట్లాడి వారి వివరాలను తెలుసుకున్న కలెక్టర్, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల జారీకి అనుసరిస్తున్న విధానంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఔషధ నిల్వల గదిని పరిశీలించి మందుల నిల్వలు, అందుబాటులో ఉన్న స్టాక్ వివరాలను తనిఖీ చేశారు. అలాగే ఇన్‌పేషెంట్, ఔట్‌పేషెంట్ రిజిస్టర్లు, ఇతర వైద్య రికార్డులను పరిశీలించారు.పాముకాటు, తేలు కాటుకు గురైన రోగులకు అవసరమయ్యే అత్యవసర మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాముకాటుకు గురైన వ్యక్తికి అందించే చికిత్స విధానం, అనుసరించే వైద్య ప్రోటోకాల్‌పై వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ రైతులకు సాగునీరు సకాలంలో అందించేందుకు కాలువల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని, అలాగే ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన, సత్వర వైద్య సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తాసిల్దార్ అశోక్ కుమార్ ఇరిగేషన్ ఈ ఈ జానీ, డాక్టర్ రుక్మాకర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్లాట్ఫారం కార్మికుల పై పంచాయతీ కన్ను

**-అన్యాయం చేసే ఉద్దేశం మార్చుకోవాలి**

**టీ మీడియా, జూన్ 12,దమ్మపేట:**పంచాయతీ వ్యవస్థ ప్లాట్ఫారం మీద బ్రతికే కార్మికుల పొట్ట కొట్టాలని చూస్తే సహించేది లేదని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పండూరి వీరబాబు హెచ్చరిస్తున్నారు.అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం దమ్మపేట రోడ్డు ఇరువైపులా పొట్టకూటికోసం డ్రైనేజీ మీద షాపులు పెట్టుకొని బ్రతికే కార్మికుల మీద పంచాయతీ కన్ను వేసి తక్షణమే ఖాళీ చేయాలని ప్రతి ఒక్క షాపుకు నోటీసులు పంపించారు. అంటే కార్మికులను వారి కుటుంబాలను రోడ్డు మీద పడేవేయాలని నిర్ణయించుకుందా అని ప్రశ్నిస్తున్నారు. కొన్ని సంవత్సరాలుగా ప్లాట్ఫారం మీద బ్రతికే వారిని వెంటనే ఖాళీ చేయాలని నోటీసులు పరిస్థితి ఏంటి? వారి జీవనోపాధి ఏంటి అని అన్నారు కార్మికుల మీద కాదు మీ ప్రతాపం బడా బాబులు రోడ్డు పక్కల స్థలాలు ఆక్రమించుకున్న దొంగ పట్టాలు పుట్టించి వారి సొంత స్థలాలు లాగా చలామణి అవుతున్న వారి మీద చూపించాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న సంతపాకల స్థలంలో షెడ్యూల్ నిర్మించి ప్లాట్ఫారం మీద బ్రతికే వారికి ఆసరా కల్పించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లల్లో ఎన్నో అవుతవుకలు ఉన్నాయి ఇల్లు లేని వారి కంటే ముందుగా ఇల్లు ఉన్న వారికే రెండు మూడు ఇల్లు ఇవ్వడం వడ్డీ వ్యాపారస్తులకు పార్టీ కొమ్ము కాసే వారికి తప్ప, ఇల్లు లేని వారికి మొండిచేయి చూపించారు ఇది ఒక ఎత్తు అయితే చనిపోయిన వారికి ఇల్లు కేటాయించడం ఇది మరీ విడ్డూరమన్నారు. మంత్రి శీనన్న మీరు చెప్పిన మాటలకు చేసే పనికి ఒక్కటి కూడా పొంతన లేవు గత ఆయాంలో ఇల్లు ఉన్న వారికి సర్వే చేసి అట్టి వారికి ఇల్లు ఇవ్వబోమన్నారు. అన్నా మరి మీ అనుచరులు దమ్ము పేటలో ఇల్లు లేని వారికి న్యాయం చేయకుండా వారికి వారే దోచుకుంటున్నారు ఇది ఎక్కడ న్యాయమని మండిపడ్డారు. ఇక్కడ డ్రైనేజీల మీద బ్రతికే వారిని ప్రత్యామ్యాయం చూపించాక అప్పుడు తొలగించమని అట్టి విధంగా కాకుండా వారిని వెంటనే తొలగిస్తే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ చూస్తూ ఊరుకోదు అని హెచ్చరిస్తున్నారు.



# ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడుగా ప్రమాణం చేసిన డాక్టర్ పులిపాటి...

**టీ మీడియా ,జూన్ 12, హైదరాబాద్ :**
**హైదరాబాద్** చంపాపేటలోని ఒక ఫంక్షన్ హాల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ విద్యావేత్త సామాజిక సేవకులు డాక్టర్ పులిపాటి ప్రసాద్ గారిని రాష్ట్ర అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ గారు ప్రమాణస్వీకారం చేయించారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు అమరవాది గారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘాలలో పులిపాటి ప్రసాద్ గారు చురుకుగా పాల్గొంటూ ఆర్యవైశు ్యలకే కాక సమాజంలోని ఇతర వర్గాలకు కూడా ఎంతో సేవ చేస్తున్నారని అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఈ రెండు సంవత్సరాలు కూడా తన సేవలను కొనసాగిస్తూ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు ఈ సందర్భంగా పులిపాటి ప్రసాద్ గారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు అమరవాది గారు నా మీద నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యత ను ఉంచారని వారికి ధన్యవాదాలు తెలుపుతూ వారి ఆలోచనలకు అనుగుణంగా ఈ రెండు సంవత్సరాలు ఎన్నో సేవా కార్యక్రమాలను రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉన్నతికి పాటుపడతానని అన్నారు పులిపాటి ప్రసాద్ గారు ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి సీతాచంద్రరావు మరియు కార్యవర్గం ఖమ్మం నగర ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుమ్మడవెల్లి శ్రీనివాస్ అభినందలు తెలియజేశారు.

